గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 300 :: హైదరాబాద్ 2-12-1960 శుక్రవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

రష్యాచే మూడో అంతరిక్ష నౌక ప్రయోగం

మాస్కో, డిసెంబరు 1: అతిసుశాలమైన శాస్త్రీయ పరికరాలతో బెల్కా-ముష్కా అను రెండు కుక్కలు, ఒక చిన్న తేనెటీగ, ఒక చిన్న సాధారణ యుగాలతో 5 టన్నుల బరువుగల మూడో అంతరిక్ష నౌకను నేడు రష్యా ప్రయోగించింది. ఇది ప్రతి 88.6 నిమిషాల కొకసారి భూమిని చుట్టి వస్తున్నది. టెలివిజన్ కెమెరాలు కుక్కల ప్రవర్తనను ఫిలిం తీస్తున్నాయి.

యు.ఏ.ఆర్ తో కాంగో దౌత్యసంబంధాల తెగతెంపులు

లియోపాల్డువిల్లి, డిసెం 1: ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకుంటూ నేడు కాంగో అధ్యక్షుడు కసవాబు ప్రకటించాడు. కాంగో సైనికులు యు. ఏ. ఆర్. రాయబారిపై అత్యాచారాలు జరిపినఫలితంగా రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని యు. ఏ. ఆర్. శాసనసభ సమితి అభిప్రాయపడినదట. కాంగో యిప్పుడు ఘానాతో దౌత్యసంబంధాల్నికూడా త్రెంచుకొనివుంది.

ఒప్పందపు విరుద్ధ వాదనలు చట్టరీత్యా, నైతికంగా అక్రమం

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన ఖాయం

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం 1

ప్రభుత్వ లేక ప్రైవేట్ రంగంలో కొత్తగూడెంనందు ఎరువుల ఫ్యాక్టరీ తప్పక స్థాపించబడగలదని నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

74వ సూత్రం క్రింద శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూ) యిచ్చిన నోటీస్‌పై పైవివరణను ప్రకటిస్తూ ఆ విషయం ప్రభుత్వపరిశీలనలో నున్నదని, తుది నిర్ణయమేదీ యింతవరకు చేయబడలేదని ముఖ్యమంత్రి తెప్పారు.

"కొత్తగూడెంలో ఎరువులఫ్యాక్టరీ స్థాపించు ప్రతిపాదనను భారత ప్రభుత్వం 1955లోనే అంగీకరించగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక చర్యలు గూడ తీసుకున్నది. ఫ్యాక్టరీ విషయాలకయి ఒక ప్రత్యేకాధికారి నియమింపబడినాడు. భూమిని ప్రత్యేకించి మన్ను పరీక్షింపబడింది. తరువాత ఫ్యాక్టరీ నిర్మాణమునకయి టెండర్లుగూడ కోరబడినవి. నిర్మాణపు పనులు గూడ ఆరంభింపబడవలసి యుండెను. ఇంతలోనే వైజాగ్‌నందలి నూనెశుద్ధికర్మాగారమున లభించు ముడి పదార్థముల నుపయోగించి ఎరువులనుత్పత్తి చేయు ఫ్యాక్టరీ విశాఖ పట్టణంలో స్థాపించుటకు అనుమతించవలసినదిగా కొందరు కోరారు. విర్లా సంస్థ ఒక అమెరికా సంస్థ గూడ విశాఖపట్టణంలో స్థాపించుటకయి అనుమతి కోరినవి. అవన్నీ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో నున్నవి. కొందరు విజ్ఞప్తిదారులు విశాఖ పట్టణంతోపాటు కొత్తగూడెం ఫ్యాక్టరీని గూడ స్థాపించుటకయి అనుమతి కోరారు. అలా ఒకే సంస్థకు రెండు ఫ్యాక్టరీలను అప్పజెప్పిన నిర్వహణయందు, ఆర్థిక విషయాలందు సౌలభ్యముండుటలేదని వారి యూహ. అట్టి ప్రతిపాదన భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమునకు అందినది" అని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రైవేట్ రంగములోనే కొత్తగూడెం ఫ్యాక్టరీ స్థాపనకనుమతిస్తే ప్రభుత్వ నిధులు వినియోగించవలసిన రు. 25 కోట్లు యితర పరిశ్రమలకయి వినియోగించు విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. కొత్తగూడెంలో యే రైనా ఒక రంగంలో తప్పక ఫ్యాక్టరీ స్థాపించబడునని వారు హామీయిచ్చారు.

ఫ్యాక్టరీని ప్రైవేటు రంగమునకు మార్చువడంతులు నిజమేమో తెలియజేయవలసిందిగా శ్రీ విశ్వేశ్వర రావు మొదట కోరగా ముఖ్యమంత్రి పై విషయాలు తెలిపారు.

జపాన్ యువరాణి అపూర్వ సౌందర్యం

ప్రధాని నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, డిసెం 1

నిన్న సాయింత్రం జపాన్ యువరాజు, యువరాణి గౌరవార్థం జరిగిన పౌరసన్మానం సందర్భంగా ప్రధాని నెహ్రూ యువరాణి మిచిలో అందానికీ, లాలిత్యానికీ జోహార్లు అర్పించారు.

"మీ(అభిహితో)తో బాటు సౌందర్యవాణి అయిన మీ సతీమణి రావడంవల్ల మేము బాల సంతోషిస్తున్నాం (హర్షధ్వానాలు). ఇక్కడ ఆమెను చూచినవారంతా ఆమె జపాన్ లావణ్యం, చిత్రకళ పోతపోసిందా అనుకొంటున్నారు" అని నెహ్రూ అన్నారు.

సవరణ

నిన్నటి పత్రికలో 4వ పేజీ 8వ కాలం మొదటపడిన తోగుట సంస్కృత పాఠశాలకు చెందిన వార్తలో ప్రధానోపాధ్యాయులపేరు శ్రీ ఎస్. రామచంద్రమూర్తిగా చదువుకొనగలరు

విశాఖలో డ్రై డాక్ నిర్మాణం

మూడో ప్రణాళికలో చేపట్టడానికి గల షరతు

న్యూఢిల్లీ, డిసెం 1

రవాణా, కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ రాజ బహదూర్ నేడు లోకసభలో శ్రీ టి. బి. విఠల్ రావు ప్రశ్నకు జవాబిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో విశాఖ పట్నంలో డ్రైడాక్‌ను నిర్మించే ప్రశ్న ఆప్రాజెక్టుఖర్చుకు తగినంత విదేశీ సహాయాన్ని పొందటంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.

ఆ డాక్ నిర్మాణానికి, విదేశీ మారకం ఖర్చుతో సహా రు. 238 లక్షలు అవుతాయని అంచనా వేయబడిందనీ, అందులో విదేశీ మారకం రు. 107 లక్షల 80 వేలుంటుందనీ ఆయనన్నారు.

ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యాన్ని గురించి వివాదం లేదన్నారు. అయితే యితర ప్రాజెక్టులతో పోల్చిచూస్తే దేనికి ప్రాధాన్యం యివ్వాలనేదే పరిశీలనాంశమన్నారు. ఈ శాఖకు కేటాయించబడిన డబ్బులో పిపింగు టనేజిని పెంచడానికి అధిక ప్రాధాన్యం, డాక్ నిర్మాణానికి తక్కువ ప్రాధాన్యం యివ్వబడుతాయన్నారు

హైదరాబాద్‌లో బహుమతి బాండ్ల ఫలితాలు

హైదరాబాద్, డిసెం 1

రు. 100 "జి" వరస, రు. 5 "ఎ ఇ." వరస బహుమతి బాండుల డ్రా ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నేటి ఉదయం జూబ్లీ హాలులో నిర్వహింపబడినది. అనివార్యకారణాలవల్ల ముఖ్యమంత్రి రాజాలకపోయారు.

రు. 100 వరస బహుమతి బాండ్లలో ఒకటి 25 వేలది, 2 పదివేలవి, 5 ఐదువేలవి, 12 ఒక వేయివి, 20 రు. 500 లవి ఉండెను. రు. 5 వరసలో రు. 7,500 బహుమతి ఒకటి, రు. 2500 బహుమతులు రెండు, రు. 1000 బహుమతులు పది, రు. 500 బహుమతులు 20, రు. 100 బహుమతులు 25, రు. 50 బహుమతులు 220 ఉండెను.

వివిధ కేంద్రములగు బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూర్, నాగ్పూర్, పాట్నా, లక్నోలందు పేర్కొన్న వరసలలోనున్న బహుమతిబాండ్ల డ్రా నేడు ఒకే పర్యాయము నిర్వహింపబడినవి.

1960 సెప్టెంబరు 1న నిర్వహింపబడిన డ్రాలో ప్రజలు రు. 7.87 లక్షల విలువగల 2538 బహుమతుల పొందారు. అందు 1225బహుమతుల మొత్తం రు. 4 94.100 అక్టోబర్ 31 నాటికే చెల్లింపబడినది.

జాతీయ పొదుపు ఉద్యమ విభాగమైన యీ పథకంక్రింద హైద్రాబాదులో బహుమతి బాండుల డ్రా నిర్వహించుట యిది మొదటి పర్యాయమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. "స్వాతంత్ర్యానంతరం అభివృద్ధిపనుల నిర్వహించు బాధ్యతను దేశమే స్వీకరించింది. ఈ అభివృద్ధిపనులకై అవసరమగు ద్రవ్యాన్ని ప్రభుత్వం విదేశాలనుండి, లోటు బడ్జెటులను చేసి లభింపచేయుచున్నది. దేశావసరాలకు కావలసినదబ్బు దేశంలోనే లభించేటట్లు చూచుకోవాలి. దేశ ఆర్థికాభ్యున్నతిని సాధించుటకై ఉద్దేశింపబడినదే పొదుపు ఉద్యమం. ప్రస్తుతం ఈ ఉద్యమం ప్రభుత్వాధికారులకు మాత్రమే పరిచయమైనట్లుగా ఉంది. ఇది ప్రజా ఉద్యమంగా పరిణమించాలి. ప్రజలు తమ సంతోషమునకుద్దేశించిన పొదుపు ఉద్యమంలో పాల్గొనాలి" అని వారుకోరారు.

"పొదుపు ఉద్యమంలో బహుమతి బాండులనుకొనుట జూదము, నట్టా వ్యాపారములాంటిదని ప్రజలు భయపడనవసరం లేదు. బాండులనుకొని ప్రజలు కోల్పోయేదేమీలేదు. వారి డబ్బు భద్రముగ నుండుటేగాక సద్వినియోగ పడుతుంది. ఈ పథకం రెండవ ప్రపంచసంగ్రామసమయంలో ప్రవేశపెట్టబడినది" అని మంత్రి చెప్పారు. ప్రజలు యీ ఉద్యమమునకు చేయూతనిచ్చి అభివృద్ధిపనులకు తోడ్పడాలని ఉపన్యాసాన్ని ముగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థించారు.

అంతకుముందు బహుమతి బాండ్ల పథకము డ్రాను గురించి బహుమతి బాండుల డ్రా పర్యవేక్షక సంఘాధ్యక్షులు శ్రీ దశరథరామరెడ్డి, ఎమ్. ఎల్. ఏ. వివరించారు.

డ్రా ఫలితాలు క్రింద నియబడినవి:

రు. 100 "జి" వరస బహుమతులు:

ఒక మొదటిబహుమతి రు. 25 000 బాండు నంబర్: 012328. రెండు రు. 10 000 ద్వితీయ బహుమతులు బాండు నంబర్లు: 027498; 006092.

రు 5000 లవి 5 బహుమతులు బాండు నంబర్లు: 031099; 067139; 082235; 026963; 036618

రు. 1000 పన్నెండుబహుమతులు నంబర్లు: 000613; 0077.7; 017141; 004915; 064483; 001640; 049661; 031364; 077315; 088156.

రు. 500 లవి 20 బహుమతులు నంబర్లు: 012408; 074351; 089252; 030819; 027691; 095635; 051200; 061352; 054260; 055949; 019140; 073685; 083910; 029086; 052977; 086131; 031689; 050182; 049121; 046249

రు. 5 "ఎ.ఇ" వరసబహుమతులు:

ఒక మొదటిబహుమతి రు. 7.500 బాండు నంబర్: 548924.

రెండు ద్వితీయ బహుమతులు రు. 2 500 బాండ్ల నంబర్లు: 098423; 020621.

పది బహుమతులు రు. 1.000 బాండ్లనంబర్లు: 250304; 250648; 043737; 218741; 712359; 190014; 179934; 629556; 618217; 018238.

20 బహుమతులు రు. 500 బాండ్లనంబర్లు: 413162; 956014 440038; 463597; 326853; 757180; 160748; 928128; 911685; 641552; 986231; 087126; 557685; 988830; 219584; 626323; 051546; 481156; 041489; 624678.

నెల్లూరు వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

శాసన సభలో వాయిదా తీర్మానంరాగా ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెం 1

నెల్లూరు జిల్లా వరద బాధితులకు ప్రభుత్వం అవసరమగు సహాయాన్ని అందజేయగలదని నేడు ఉప ముఖ్య మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి శాసన సభలో చెప్పారు.

ఈమధ్య వరదల వల్ల నెల్లూరు జిల్లాలో ఉత్పన్నమైన పరిస్థితులపై శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వాయిదా తీర్మానమును ప్రతిపాదించగా ఉపముఖ్య మంత్రి పైవిషయం తెలిపారు. ఆ తర్వాత శ్రీ సుబ్బారెడ్డిగారు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు.

రాష్ట్రమంతటి వరదలు, కాటక పరిస్థితులను చర్చించుటకై డిసెంబర్ 10, 11 తేదీలు ప్రత్యేకించబడినవని, అప్పుడు పైవిషయాన్ని గూర్చి చర్చకొనసాగించవచ్చని స్పీకర్ శ్రీ ఎ. కాశీశ్వరరావు చెప్పారు.

నెల్లూరు వరదల విషయం ప్రభుత్వమునకు తెలుసని; జిల్లా వరదబాధితుల సహాయార్థం వీలైన చర్యలు తీసుకోబడుచున్నవని; ప్రజలకు ఆహార వస్త్ర రూపములో యింతవరకే సహాయం చేయబడిందని, యీ విషయంలో తగు చర్యలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్లకు, తదితర అధికారులకు ఆదేశము లివ్వబడినవని, వారు నివేదికలు సమర్పించవలసిందిగా కోరబడినారని ఉపముఖ్యమంత్రి అన్నారు. శ్రీ రంగారెడ్డి డిసెంబర్ 11న జిల్లాను దర్శించి యేచటనైనా సహాయపడవలసిన పరిస్థితులుంటే తప్పక చర్యలు తీసుకుంటారట.

మొదట శ్రీ సుబ్బారెడ్డి తీర్మానమును ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ఒక కోటి రూపాయలనైనే యుంటుందని; 85,000 ఎకరాలు వరదకు గురియై వ్యవసాయమునకు అనుకూలమైనదని. ఆ భూమిపై వ్యవసాయముచేయ వీలుపడదని; ఎన్నో వళుపులు నశించాయని, పెక్కు రహదారులుగూడ వరదకు గురి అయ్యాయని వివరం చేశారు.

"వరదలవల్ల సూళ్ళూరుపేట తాలూకా చాలా దెబ్బతిన్నది. తాలూకాలో 300నుండి 400 చెరువులకు గండ్లుపడియుండవచ్చు. దాదాపు 2000 ఎకరాలు యిసుకమయమయ్యాయి. కనుక అట్టి భూములను వ్యవసాయ యోగ్యంగా చేయుటకై ప్రభుత్వం బుల్‌డోజర్ల నిచ్చి సహాయపడాలి" అని శ్రీ సుబ్బారెడ్డి కోరారు.

గూడూరు తాలూకా యందలి క్రొత్తగా నిర్మింపబడి యింకా రాకపోకలైనా సాగని రోడ్డు చాలాసార్లు తెగిపోయి నిరుపయోగమైనదని, రోడ్డుపై నిర్మింపబడిన 5 వంతెనలు గూడ కొట్టుకుపోయాయని దీనివల్ల సాంకేతిక నిపుణులు యెంతటి మేధా సంపన్నులో విదితమైందని వారన్నారు.

మంత్రులు వరద ప్రాంతాలను పర్యటించి తగుచర్యలు తీసుకోవాలని శ్రీ సుబ్బారెడ్డి కోరారు.

నదీజలాల పంపిణీపై అసెంబ్లీలో సమర్థన తీర్తానం ప్రవేశపెడ్తూ మంత్రి శ్రీ అల్లూరి పునర్వివరణ

కేంద్రాన్ని విమర్శిస్తూ శ్రీ సుందరయ్య ప్రసంగం

హైదరాబాద్, డిసెంబర్ 1

1951 లో వెనుకటి బొంబాయి, మైసూరు, మద్రాసు, మధ్యప్రదేశ్, హైద్రాబాదు రాష్ట్రాలు కావించుకున్న కృష్ణా, గోదావరి నదీజలాలపంపిణీ ఒప్పందాన్ని యీనాడు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఖాతరు చేయదలచకపోవడం నైతికంగానే కాక చట్టరీత్యా కూడా అక్రమం అని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రకటించారు.

వెనుకటి ప్రభుత్వాలు చేసిన ఒప్పందాల్ని తర్వాతి ప్రభుత్వాలు మన్నించకపోవడమే సంభవిస్తుంటే దీనికి అంతం ఉండదనీ అరాచక స్థితియే ఎదురౌతుందనీ శ్రీ అల్లూరి పేర్కొన్నారు.

నదీజలాల పంపిణీ వివాదంలో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వాదాన్ని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ దృక్పథాన్ని సమర్థిస్తూ 1951 ఒప్పందమే యీనాడు కూడా ఖాయవడాలని పేర్కొన్న తీర్మానాన్ని మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు నేడు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు.

మైసూరు ప్రభుత్వం తాను ఒప్పందాన్ని ద్రోహవరచలేదని యీనాడు వాదిస్తున్నదిగాని యిదివరకు యీ ఒప్పందం గురించి లేఖలు వ్రాస్తూ కొద్దిపాటి మార్పుల్ని మాత్రమే కోరి ఉన్నదనీ శ్రీ సత్యనారాయణరాజు అన్నారు. 1951 ఒప్పందమే కొనసాగాలని ఆంధ్రులు పట్టుబట్టడానికి కారణం ప్రాంతీయాభిమానాలు మాత్రం కాదని ఆయన స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ మిగులు ధాన్యం దేశమంతటికీ వినియోగపడుతున్న నిదర్శనాన్ని ఆయన పేర్కొన్నారు.

కోయనా నదిని అరేబియా సముద్రంలోకి మళ్ళించి తద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలన్న మహారాష్ట్ర అభిమతం ఎక్కువఖర్చుతోను, నీరు వృథాకావడంతోను కూడిఉన్నందున అభిలషణీయం కాదని శ్రీ రాజు అన్నారు. వ్యవసాయానికి పనికివచ్చే నీరు వృథాగా సముద్రంలోకి వదలబడడం చాల తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమన్నారు.

నిరాకరింప వీలులేని ఆంధ్రప్రదేశ్ కోర్కెల్ని కాదని 1951 ఒప్పందము పునర్వివారణజరిపించాలనడంతృతీయ ప్రణాళిక ద్వారా ఎంతో అభివృద్ధి సాధించదలుస్తున్న దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య తీవ్ర వైషమ్యాలకు దారితీస్తుందని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రకటించారు.

కొందరు ఆంధ్రుల్ని నీటిసమస్యపై మూర్ఖిస్తున్నట్లు విమర్శిస్తున్నారు. అదిమాత్రం సబబు కాదు. దేశ సమైక్యత దృష్ట్యా యీ విమర్శ ప్రయోజనకారి కాదని శ్రీ రాజు అన్నారు.

ప్రతిపక్షనాయకుని సమర్థన

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య తీర్మానాన్ని బలపరిచారు. వివాదం దేశైక్యతావశ్యకత దృష్ట్యా సమరసంగా పరిష్కరింపవలదని అదేసిద్ధాంతమైతే రాజస్థాన్‌కు భక్రా-నంగల్ మండినీనులభించే అవకాశమేఉండదనీ శ్రీ సుందరయ్య పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ కొత్తగా నీటిని అధికంగా కోరడం లేదు. ఇప్పుడు తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పేర్లు మారాయే గాని 1951 కి పూర్వం ఆలోచించబడినవే. మునుపటి కృష్ణా - పెన్నార్, సిద్ధేశ్వరం ప్రాజెక్టులేనాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులుగా రూపొందాయి. అలాగే రామపాద సాగరం ప్రాజెక్టుకుబదులు గోదావరి ఇతర ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయి అని శ్రీ సుందరయ్య వివరించారు పైగా ఈప్రాజెక్టుద్వారా కృష్ణా గోదావరి జలాల సంపూర్ణ ప్రయోజనాన్ని రాష్ట్రం పొందజాలదనీ ఇంకా నీరు దొరకాల్సిన సేద్య భూములు మిగిలిపోతాయనీ శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రసంగం ముగియకుండానే సభ రేపటికి వాయిదా పడింది.

టేబుల్ టెన్నిస్ తాత్కాలికస్టేడియం పూర్తిగాదగ్ధం

హైదరాబాద్, డిసెం 1

ఫతేమైదాన్‌లోని టేబుల్ టెన్నిస్ స్టేడియం యీఅర్ధరాత్రి అకస్మాత్తుగా అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా ధ్వంసమై పోయినది. ఈ పోటీలకోసం తడికలతో ప్రత్యేకంయీ స్టేడియంకట్టబడింది. ఇందులో డిసెంబరు 4 వరకూ పోటీలు జరుగాల్సి ఉన్నాయి రాత్రి 2 గంటల ప్రాంతములో జరిగిన యీ అగ్ని ప్రమాదంలో కొద్దిగా గ్యాలరీ భాగం మిన్నహాయించిసోఫాలుకుర్చీలుపూర్తిగా కాలిపోయాయి. కారణంతెలియరాలేదు.

ప్రదేశ్ ప్రభుత్వం నైతికంగా చట్టబద్ధముగా నడుచుకుంటూ ప్రవర్తిస్తున్నదని ఆయనఅన్నారు. ఈసమస్య పరిష్కారాన్ధ్యత కేంద్రాదనీ కేంద్రం శ్రద్ధ తీసుకోవడం లేదనీ శ్రీ సుందరయ్య ఆరోపించారు. ఒప్పందానికి రెండింటి అన్ని రిజర్వుల్ని కేంద్రం బయటపెట్టడం లేదనీ కేంద్రంవద్ద పరిపక్వ రాష్ట్రాలకే అరిచేరు చూపే అవకాశం దొరుకుతున్నదనీ ఆయన అన్నారు.

ఒప్పందానికి అతీతపరచి తీరదంటూ మైసూరు ప్రభుత్వం ఇదివరలో వ్రాసిన లేఖను కేంద్రం బైటపెట్టాలని శ్రీ సుందరయ్య డిమాండు చేశారు. నదీ వ్రవాహ తలం లెక్కవ్రకారం నీటి కేటాయింపు జరుగరాదనీ అదేసిద్ధాంతమైతే రాజస్థాన్‌కు భక్రా-నంగల్ మండినీనులభించే అవకాశమేఉండదనీ శ్రీ సుందరయ్య పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ కొత్తగా నీటిని అధికంగా కోరడం లేదు. ఇప్పుడు తలపెట్టిన ప్రాజెక్టులన్నీ పేర్లు మారాయే గాని 1951 కి పూర్వం ఆలోచించబడినవే. మునుపటి కృష్ణా - పెన్నార్, సిద్ధేశ్వరం ప్రాజెక్టులేనాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులుగా రూపొందాయి. అలాగే రామపాద సాగరం ప్రాజెక్టుకుబదులు గోదావరి ఇతర ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయి అని శ్రీ సుందరయ్య వివరించారు పైగా ఈప్రాజెక్టుద్వారా కృష్ణా గోదావరి జలాల సంపూర్ణ ప్రయోజనాన్ని రాష్ట్రం పొందజాలదనీ ఇంకా నీరు దొరకాల్సిన సేద్య భూములు మిగిలిపోతాయనీ శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రసంగం ముగియకుండానే సభ రేపటికి వాయిదా పడింది.

యు.పి. కాంగ్రెసు శాసన సభా పార్టీ నాయకుడుగా శ్రీ సి.బి.గుప్త

పంత్ విజ్ఞప్తిపై నెహ్రూ వాంఛితాన్ననుసరించి పార్టీ సమావేశంలో పోటీలేకుండా ఎన్నిక

లక్నో, డిసెం 1

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చంద్రభాను గుప్త నేడు కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకుడుగా పోటీ లేకుండా ఎన్నుకోబడినారు.

శ్రీ గుప్త పేరును మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ చరణ్ సింగ్ ప్రతిపాదించారు. బేగం ఐజాజ్ రసూల్ మరికొందరు సభ్యులు బలపరిచారు.

ప్రస్తుత పార్టీ ఉపనాయకుడు ఆరోగ్యమంత్రి డా॥ హుకుంసింగు ఇక్కడికి చేరిన శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అంతకుముందు మంత్రివర్గ పక్షంవారి సమావేశంలో ప్రసంగించారు.

ఎన్నికకుముందు 19మందిమంత్రుల తరపున ఒక ప్రకటనచేస్తూ డా॥ సంపూర్ణానంద్ ఎన్నికలోగాని కొత్త ప్రభుత్వం ఏర్పాటులోగాని జాముతో కొయ్యతీసుకోమన్నారు. నేటిమధ్యాహ్నం యీఎన్నికనిమిత్తం పార్టీ సమావేశం జరిగింది.

పండిట్ పంత్ విజ్ఞప్తి

కేంద్ర హోంమంత్రి పండిట్ గోవిందవల్లభ్ పంత్ నేటి ఉదయం కాంగ్రెసు శాసన సభాపార్టీ సమావేశంలోముచ్చటిస్తూ ప్రధాని నెహ్రూ వాంఛను మన్నించి శ్రీ సి.బి.గుప్తను పార్టీ నూతన నాయకుడుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం, దేశంయొక్క విస్తృత ప్రయోజనాల్ని దృష్టిలో వుంచుకుని తగు చర్యల్ని గైకొనాలనిఆయనకోరారు.

అంతర్జాతీయ జాతీయ అంశాలపై మనకు నెహ్రూ నాయకత్వం ఉందనీ, ఆయన అభిప్రాయాల్ని చాలపెద్ద దేశాలే పరిగణనకు తీసుకొంటాయనీ ఆయనన్నారు. మహానాయకుడు శ్రీ నెహ్రూ హస్తాన్ని మన మంతా పాటించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యాలయంలో టెలిఫోన్ ఏర్పాటుచేయబడింది. దాని నంబరు 6660.

బేగంపేట నవ్యాంధ్ర నాట్య మండలి 12వ సర్వసభ్య సమావేశం డిసెంబరు 4వ తేదీమధ్యాహ్నం 2గంటలకు మండలి ఆవరణలో జరిగినప్పుడు కార్యవర్గం ఎన్నుకో బడుతుంది

1960 డిసెంబరు 4 వ తేదీ ఆదివారం

గుర్తుంచుకోండి!

సినీతార

వహీదా రెహమాన్

నృత్య ప్రదర్శనము

ఎగ్జిబిషన్ థియేటరులో సా॥ 6-30 లకు

ప్రవేశరుసుము: రు. 10/-(రిజర్వుడు), రు. 5/-, రు. 3/-.

టికెట్లు దొరుకు చోట్లు:-

(1) ఎగ్జిబిషన్ ఆఫీసు, ముక్రంజాహి రోడ్, హైద్రాబాద్ ఫోన్: 4558.
(2) ప్రిన్స్ స్టోర్, ఆబిడ్ రోడ్ (రు. 5/-, రు. 3/-)
(3) కథియవార్ స్టోర్స్, సికింద్రాబాద్ (రు. 5/-, రు. 3/-)

ఏర్ మార్షల్ ఇంజనీర్

విమానదళ ప్రధానాధికారిగా పదవీ స్వీకారం

కొత్తఢిల్లీ, డిసెం 1

ఏర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్ నేడు లాంఛన ప్రాయంగా భారత విమాన దళాధిపతిగా పదవిని స్వీకరించారు.

ఢిల్లీ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్

మార్వారి హిందీ విద్యాలయంవారి ఆవరణలలో

మెట్లగూడారోడ్, సికింద్రాబాదు. అఫ్‌జల్‌గంజ్‌రోడ్, హైద్రాబాదు

అన్ని రకములైన ఇంజనీరింగ్ కోర్సులకు:

అనగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఆర్కిటెక్చర్‌లలో డిప్లామా, డిగ్రీకోర్సులకు

సంప్రదించండి:

(కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములచే గుర్తింపబడినది)

వ్యక్తిగతముగా గాని లేక పోస్టులద్వారాగాని కితుడబొందవచ్చును.

సీట్లు పరిమితము. ప్రాస్పెక్టసు 58 న. పై.

కొత్తరకముల పిల్లు మరియు ఫినేత చీరలకు

నీలకంఠం నర్సిములు బట్టల దుకాణం

ESTD. 1914

సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

సాంఘిక భద్రతపై అంతర్జాతీయ కార్మిక సంస్థ శిక్షణ తరగతి

కార్మిక ఉపమంత్రి శ్రీ మిశ్రా ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెం 1

భారత ప్రభుత్వంతో కలిసి అంతర్జాతీయ కార్మిక సంస్థ సాంఘిక భద్రతా నిర్వహణపై ఒక నెలరోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతిలో కేంద్ర కార్మిక, పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఉపన్యాసంలో ఉపన్యాసంచేస్తూ, తరగతిలో పాల్గొంటున్న సాంఘిక భద్రతా నిర్వాహకులు ఏ దేశాలనుంచి వచ్చారో, ఆ పది ఆసియా దేశాలు సాంఘిక భద్రతా సౌకర్యాల విషయములో ఒకే దశలో ఉన్నాయనీ, అందువల్ల వారు ఒకరి అభిప్రాయాలను ఒకరికి తెలుపుకోవడం చాలా లాభకారిగా ఉండక తప్పదనీ అన్నారు.

సాంఘిక భద్రతా సౌకర్యాలు, వాటి నిర్వహణ ఎలా ఉండాలి సమర్థంగా అవి సాగడానికి ఏమి చెయ్యాలి? అనే విషయమై యీ తరగతిలో వారు జరిపిన చర్చలు వారి భావాలను ప్రస్ఫుటం చేయగలవనీ, వారి అనుభవ సారూప్యం అందుకు తోడ్పడగలదనీ ఆయన అన్నారు. ఇప్పుడు యీ శిక్షణ ద్వారా తాము గడించిన అనుభవాన్ని, విజ్ఞానాన్ని తమతమ దేశాలలో సాంఘిక భద్రతా పథకాల నిర్వహణలో ఏకొంతగానో ఉపయోగించినట్లయితే, యీ కృషి సార్థకమైనట్లేనని అన్నారు.

శిక్షణార్థులు ఏయే దేశాల నుంచి వచ్చారో, ఆ దేశాలకు ఆచార సంప్రదాయాలలో, సాంస్కృతిక వారసత్వములో ఆర్థిక స్థితిగతులలో ఎంతో పోలిక ఉన్నదనీ, ఆయా దేశాలలో సాంఘిక భద్రతా వ్యవస్థను రూపొందించడంలో యీ విషయాన్ని గమనించాలనీ చెప్పారు.

ఇలాంటి చర్చా గోష్ఠులు ఒకరి అభిప్రాయాలనూ, విజ్ఞానాన్నీ ఒకరు తెలుసుకోవడానికీ, వాటిని ప్రచారం చేయడానికి ఎంతో ఉపకరిస్తాయనీ శ్రీ మిశ్రా అన్నారు. తాము ఇప్పుడు గడించిన విజ్ఞానాన్నీ, అనుభవాన్ని ఏ విధంగా వినియోగించగలిగింది వివరిస్తూ, శిక్షణ తరగతి డైరెక్టరుకు శిక్షణార్థులు నివేదికలు సమర్పించడం వగైరా అనంతర కార్యక్రమాన్ని గురించి ప్రస్తావిస్తూ, యీ శిక్షణ తరగతి ఎంతవరకు జయప్రదం అయింది అనేది మదింపు చేయడానికి యీ అనంతర కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ మిశ్రా అన్నారు.

రాష్ట్రంలో మద్య నిషేధ నేరాలు

హైదరాబాద్, డిసెం 1

గత సెప్టెంబర్ నెలలో 18671 మద్యనిషేధ కేసులు మన రాష్ట్రంలో పట్టుకొనబడినవి అంతకు క్రితం నెలలో ఇట్టి నేరాలు 14582 జరిగినవి. ఇవి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలకు సంబంధించినవి.

రు. 5/-కు కెమెరా!



మా చైన్ సిస్టమ్ పథకము ద్వారా అందమైనట్టి ఇంగ్లీషు ఫోల్డింగ్ కెమెరాను రు. 5/-లకు పొందండి. పోస్టేజి రు. 1/25 అదనము.

గమనిక: మా కాశ్మీర్ సెంట్‌ను అభివృద్ధిచేయుటకు ఈపథకము ప్రవేశపెట్టబడినది. దీనిని వినియోగించుకోండి!

Indian Chamber of Science.
[G. P. H.] Jullundur City

15 వ సంయుక్త వారము

శ్రీ విశ్వభారతి ఫిల్మ్స్

బర్సాత్ కి రాత్

అశోక్ - హైదరాబాద్

8 ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

శార్వరి సం॥ మార్గశిర శు॥ చతుర్దశి
ఉ 8-38 కృత్తిక రా 6-55
ఉ 8 ప 7-48 వరకు
(శాలివాహన శకము: 11-9-1882)
1960 డిసెంబరు 2 శుక్రవారము

> "విరుదొదవ్వుల గార్యము
> గని కొని వలయుపని
> మున్న కావి-పంగనేరని
> జడుఁడు దీర్ఘసూత్రుం
> డనునన్ముత్స్యంబుభంగి
> నాపద నొందున్."
>
> - భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 డిసెంబర్ 2

శుక్ర వారము

బెరూబారీ సమస్య

1958 సంవత్సరములో అప్పుడు పాకిస్తాన్‌కు ప్రధానమంత్రిగా నుండిన మిస్టర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌తో భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జరిపిన సంప్రదింపుల ఫలితముగా ఒక ఒడంబడిక కుదిరియుండెను. ఈ ఒడంబడిక ప్రకారము పశ్చిమ బెంగాల్ ప్రాంతములోని బెరూబారీ అను ఒక చిన్న భూభాగమును (కొన్ని చదరపు మైళ్ళ వైశాల్యము గలది మాత్రమే) పాకిస్తాన్‌కు యీయవలెనని అంగీకరించబడియుండెను. తరువాత యీ ఒడంబడికను ధృవీకరణ కొరకు పార్లమెంటులో ప్రవేశపెట్టుట జరిగినది. దీనితో యీ సమస్య ఒక పెద్ద వివాదాంశముగా పరిణమించినది. ప్రతిరోజు పత్రికలలో యీ విషయమై ప్రకటిత మగుచున్న వార్తలను పత్రికా పాఠకులు గమనించియే యుందురు.

దేశములో, ముఖ్యముగా బెంగాల్ రాష్ట్రములో యీ విషయమై జరుగుచున్న ఆందోళన కేంద్ర ప్రభుత్వానికి ఒక క్లిష్ట సమస్యగా పరిణమించినది. ఈ సందర్భమున గడచిన రెండు సంవత్సరాలలో జరిగిన సంగతులను గమనించవలసి యుండెను. పార్లమెంటులో యీ ఒడంబడిక వివరాలు ప్రవేశపెట్టినప్పుడు రాజ్యాంగ సంబంధమైన ఒక ఆక్షేపణ చేయబడియుండెను. సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తిగల దేశములోని ఒక భూభాగమును పరాయి దేశానికి స్వాధీనము చేయుహక్కు ప్రభుత్వానికిగలదా యనునది యీ ఆక్షేపణయొక్క ముఖ్యప్రాతిపదిక. తరువాత యీ ఆక్షేపణనుగూర్చి అభిప్రాయము తెలుపవలసినదని సుప్రీంకోర్టును అభ్యర్థించుట జరిగినది. సుప్రీం కోర్టు యీ సమస్యను పరిశీలించి వెల్లడిచేసిన అభిప్రాయమును అనుసరించి, రాజ్యాంగ చట్టానికి సవరణ నొకదానిని ప్రతిపాదించి, యీ ఒడంబడికకు సంబంధమైన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుటకు నిర్ణయింపబడినది. ఈ సారి పార్లమెంటు సమావేశములో యీ బిల్లును ప్రవేశపెట్టుట జరుగగలదని ఆశించబడినది. కాని ప్రస్తుతము అటువంటి అవకాశాలు కనుపించుట లేదు. బహుశా రాబోవు పార్లమెంటు సమావేశములో యీ బిల్లును ప్రవేశపెట్టుట జరుగవచ్చును.

బెంగాలు రాష్ట్రములో యీ విషయమై తీవ్ర ఆందోళన చెలరేగుచున్నది. అన్ని రాజకీయ పక్షాలు యీ ఆందోళనను బలపరచుచు, యీ ప్రాంతమును పాకిస్తాన్‌కు యీయరాదనిఉద్ఘాటించుచున్నవి. ఇందుపలన కేంద్ర ప్రభుత్వము ఒక విచిత్రమైన క్లిష్టపరిస్థితిని యెదుర్కొన వలసి వచ్చుచున్నది. బెంగాలు శాసన సభలో యింతకుముందు, యీ విషయమై ఒక తీర్మానము కూడ ప్రవేశపెట్టబడి, యీప్రాంతాలను పాకిస్తాన్‌కు అప్పగించ రాదని యేకగ్రీవముగా తీర్మానించుట జరిగినది. తిరిగి యీ సారి శాసన సభ సమావేశములో కూడ మరొక పర్యాయము యీతీర్మానమును ఆమోదించి, ఉద్ఘాటించుట జరుగగలదని తెలియుచున్నది. డాక్టర్ బి. సి. రాయ్ వంటి అనుభవజ్ఞుడు, జాతీయ నాయకుడు, రాజనీతి విశారదుడు యీ తీర్మానమును బెంగాల్ శాసనసభచేత ఆమోదింపజేయుట వలన కేంద్ర ప్రభుత్వము యిబ్బందిలో యిరుకుకొనవలసివచ్చినది. కొంచెము ప్రశాంతముగా ఆలోచించినచో, బెంగాల్ ఆందోళనకు ప్రధాన కారణము గడచిన సంవత్సరాల సంఘటనల వలన కలిగిన ఉద్రేకమేయని చెప్పవచ్చును. ఎందుకనగా దేశవిభజన ఫలితముగా బెంగాల్ విభజన జరిగినది. ఆ విభజనవలన కలిగిన గాయాలు యింకను మానలేదు. అందుచేత బెంగాల్ ప్రజలు యీవిషయమై ఉద్రేకముతో వ్యవహరించుచున్నట్లు తోచుచున్నది.

ఈ ఒడంబడిక ఫలితముగా పాకిస్తాన్‌కు యిచ్చుచున్న ప్రాంతము చాల స్వల్పమైనది. విదేశాలతో ప్రభుత్వము చేసికొనిన ఒడంబడికలు నిరాకరించుట సరియైన పద్ధతి కాజాలదు. అందువలన ప్రభుత్వముయొక్క ప్రతిష్ఠ అంతర్జాతీయముగా దెబ్బతినగలదు. శ్రీ నెహ్రూవంటి దేశభక్తుడు, ప్రధానమంత్రిగా చేసిన ఒడంబడికలను నిరాకరించుట న్యాయము కాజాలదు. ఈ విషయమై చెలరేగుచున్న ఆందోళననుజూచి, పాకిస్తాన్ ప్రభుత్వము మనకు మరింత సంకటము కలిగించుటకు ప్రయత్నించగలదు. కావున యీ సమస్యను ఉద్రేకముయొక్క వేడితోగాక ప్రశాంతముగా ఆలోచించి, కేంద్ర ప్రభుత్వమును సంకటములో చిక్కించు పరిస్థితిని బెంగాల్ ప్రభుత్వము కలిగించక రాజనీతిజ్ఞతతో వ్యవహరించవలసి యుండును. బెరూబారీని గూర్చి బెంగాలులోని ఆందోళనను గమనించి, కేంద్రప్రభుత్వము కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పాకిస్తాన్ ప్రభుత్వమునకు చేయగా, మన యిబ్బందిని గమనించి పాకిస్తాన్ అందుకు సుముఖముగా లేనట్లుగూడ కొన్ని వార్తలు తెలుపుచున్నవి. పశ్చిమ బెంగాలు ప్రభుత్వముతో వాస్తవిక దృక్పథముతో, వివేకముతో వ్యవహరించవలసి యుండును.

అఖిలభారత పోలీస్ ఆటల పోటీలు

హైదరాబాదులో జనవరి 31 నుండి ఫిబ్రవరి 7 వరకు

హైదరాబాద్, డిసెం 1

హైదరాబాద్‌లో తొలి మారుగా 1961 జనవరి 31 నుండి ఫిబ్రవరి 7 వరకు జరిగే అఖిలభారత పోలీస్ ఆటలపోటీలందు అండమాన్స్‌తో సహా దేశపు అన్ని ప్రాంతాలనుండి 00 పోలీస్ వారు పాల్గొనగలరు. ఈ ఈ పోలీస్ ఆటల పోటీలు రాష్ట్ర ప్రభుత్వం రు. 80 వేల మంజూరు చేసినది.

పత్తి గింజలనుండి కాంక్రీటు

మాస్కో, డిసెంబర్ 1

ఉజ్బెక్ రసాయనికశాస్త్రజ్ఞులు పత్తి గింజలనుండి కాంక్రీటును తయారు చేశారు.

ఈ కొత్త పదార్థం, సిమెంటు ఆధారంగా వుండే మామూలు కాంక్రీటు కంటె మూడునుండి ఏడురెట్లు బలముగావుంటుందని పరీక్షలవల్ల విశద మయింది. ఇది నిప్పుకీ, ద్రావకానికీ, నీటికీ తట్టుకోగలదు; దీనిగుండా వేడిమి, విద్యుచ్ఛక్తి చొరబడలేవు.

హైడ్రాలనిస్ పద్ధతిపై పత్తి గింజల పైపొరనుండి తీయబడిన పదార్థం యిందులో సిమెంటుకు బదులుగా వుపయోగించబడింది.

ఈ కొత్త కాంక్రీటు ముఖ్య లక్షణమేమిటంటే అది లోహాన్ని గట్టిగా అంటిపెట్టుకుని వుంటుంది.

వెదుళ్ళు ఎక్కువగా లభించే ఆసియా ఆఫ్రికాదేశాలలో యీ కొత్త కాంక్రీటు బాగా వుపయోగపడగలదని ఉజ్బెక్ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఎందుకంటే చవగ్గా తయారయే రీన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటు నిర్మాణాలలో రీన్‌ఫోర్స్‌మెంటుగా ఉక్కుకు బదులు వెదుళ్లను వుపయోగించవచ్చును.

భారత పారిశ్రామిక అభివృద్ధికి మిత్రదేశాల సహకార ఆవశ్యకత

మైసూరు సిమెంట్సు ప్రారంభోత్సవ సందర్భంగా శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి అభిభాషణ

బెంగుళూరు, డిసెం 1

భారత అభివృద్ధి పథకాలకు ఆర్థిక పెట్టుబడులు భారత పారిశ్రామిక వేత్తలనుంచే కాకుండా పెద్ద మొత్తాలలో విదేశీ ద్రవ్యం అవసరం కూడా ఎంతోఉన్నదన్న అభిప్రాయాన్ని భారతప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఇక్కడ వెల్లడించారు. పెట్టుబడులు, ఋణాల రూపంలో ఈ విదేశీ ద్రవ్యం అమెరికావంటి మిత్రదేశాల నుంచి లభించగలదని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

బెంగ్లూరుకు 70 మైళ్ల దూరంలో ఉన్న అమ్మసంద్రంలో ఈ ఉదయం మైసూరు సిమెంటు ఫ్యాక్టరీకి శంకుస్థాపనచేస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా అన్నారు.

ఈ ఫ్యాక్టరీ భారత- అమెరికా ఉమ్మడి కృషితోనిర్మాణమవుతున్నది. ఇక్కడి ప్రియివేటు, ప్రభుత్వ సంస్థలు అమెరికాలోని కెయిజర్ సంస్థ సహాయంతో ఈ నిర్మాణానికి పూనుకొన్నవి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి కెయిజర్ సంస్థ 25 లక్షల రూపాయల పెట్టుబడి. సాంకేతిక సహాయం సమకూర్చుకున్నది. అంతేకాకుండా, ఈ ఫ్యాక్టరికి అమెరికా ప్రభుత్వం అభివృద్ధి ఋణనిధి నుంచి 55 లక్షల (రూపాయలలో) అప్పు కేటాయించినది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కెయిజర్ సంస్థను అభినందిస్తూ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో తలపెట్టిన అల్యూమినమ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో కూడా ఈ సంస్థ కలిసి పనిచేస్తున్నదిఅన్నారు.

మైసూరు సిమెంట్సు సంస్థ ప్రమోటరు శ్రీ పి. కె. సారంగపాణి ముదలియార్ మాట్లాడుతూ ఇట్లా అన్నారు. సిమెంటు, ఉక్కు, నౌకా నిర్మాణం, కార్లు, విమానాలు, అల్యూమినమ్, ఎలెక్ట్రానిక్‌ల వంటి పరిశ్రమలలో విశ్వ విఖ్యాతి గాంచిన కెయిజర్ సంస్థతో కలిసి మేము పని చేయగలగటం, మాకూ దేశానికీ అదృష్టమని చెప్పాలి.

"ఇక్కడ ఈ సంస్థకు గొప్పగా తోడ్పడుతూ, దీని ఇంజినీరింగ్ ఇన్‌స్టలేషన్, ఎస్టాబ్లిష్‌మెంటుకు ఇన్‌ఛార్జిగా ఉన్న కెయిజర్ ఇంజినీర్స్ ఓవర్‌సీస్ కార్పొరేషన్ వైస్-ప్రెసిడెంటు రేమండ్ డబ్ల్యు. ఫిషర్‌ను శ్రీ ముదలియార్ పరిచయంచేశారు.

ఢిల్లీలో అమెరికా రాయబార కార్యాలయంలో ఆర్థిక సలహాదారు రూఫస్ బి. స్మిత్ రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ తరపున మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ భారత- అమెరికాల ఉమ్మడి వారిశ్రామిక, సాంకేతిక కార్మిక విజయం అన్నారు.

భారతదేశపు బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేయగలుగుతున్నందుకు అట్టి సహాయము యిక్కడ సద్వినియోగ మవుతున్నందుకు అమెరికా గర్వపడుతున్నది అన్నారు శ్రీ స్మిత్.

అమెరికా భారతదేశానికి ఈక్రింది వివిధరూపాలలో సహాయం చేస్తున్నది అన్నారు: (1) ఆహారధాన్యాల రూపములో భారత ప్రజలకు సహాయం (2) డాలర్లలో రూపాయలలో ఋణాల రూపంలో భారత ప్రభుత్వానికి సహాయం (3) నిపుణుల చేత మయంద్వారా, శిక్షణ సౌకర్యాలు కల్పించడం ద్వారా సహాయం (4) ప్రయివేటు రంగానికి సహాయం.

ఉత్సవాన్ని ప్రారంభిస్తూ భారత ప్రభుత్వ నిర్మాణాల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి తృతీయ పంచవర్ష ప్రణాళికలో సిమెంటు ఉత్పత్తి 150 లక్షల టన్నులు కావటానికి ఈ ఫ్యాక్టరీ తోడ్పడగలదన్నారు. ఈ ఫ్యాక్టరీ స్థాపకులను ఆయన అభినందించారు.

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జత్తి మాట్లాడుతూ సాలుకు లక్ష టన్నులు సిమెంటు ఉత్పత్తిచేయటానికి ఈ కంపెనీ కృషిచేయాలని కోరారు.

వచ్చే సెప్టెంబర్‌లో మైసూరు సిమెంట్సుపని ప్రారంభించ గలదని భావించ బడుతున్నది.

జాతి అభివృద్ధిలో విద్యా కార్యక్రమాల పాత్ర

డాక్టరు హుమాయూను కబీరు ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

విద్యవల్ల ప్రకృతి శక్తులపై మానవుని అధికారం ఇనుమడించిందనీ, ఆ అపారశక్తులను తోటి మానవుని వినాశానికి కాక ఉద్ధరణకు వినియోగించినప్పుడే మానవుడు తన పరమావధిని చేరుకోగల్గుతాడనీ, ఇందుకు విద్యవల్ల ప్రజల వైఖరిలో సమగ్రమైన మార్పు అవసరం అవుతుందనీ. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి డాక్టరు హుమాయూన్ కబీర్ శాన్‌ఫ్రాన్సిస్కోలో అమెరికా విద్యా జాతీయ మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ వక్కాణించారు.

విజ్ఞానం, సాంకేతిక శాస్త్రం అనంతంగా పురోగమించడం వల్ల. ప్రపంచం నుంచి క్షామాన్నీ, వ్యాధిని. యుద్ధాన్ని నిర్మూలించి వేయజాలిన శక్తి మానవునికి యీనాడు లభించిందనీ, మన జీవితాలపై విజ్ఞానం ప్రసరించే ప్రభావాన్ని మనం ఉపేక్షించరాని మాట నిజమే. అయినా, మానవ శ్రేయస్సుకు ఉపకరించే ఇతర కళలను మనం వ్యాపింప చేయడం కూడా అత్యవసరమనీ, డాక్టరు కబీర్ అన్నారు.

సాంఘిక చైతన్యం

"ప్రజలలో సాంఘిక చైతన్యం వికసించి, తాము అన్వేషించే సౌకర్యాలు ఇతరులందరికీ కూడా అందుబాటులోకి తేవడం కోసం పోరాడగల సాంఘిక న్యాయాసక్తి దీక్ష ఉన్నప్పుడే, జాతీయ వ్యక్తులు అభివృద్ధి చెందుతారు. అందరు మానవుల పట్ల కారుణ్యం, సామరస్యం పెంపొందించి, సాంస్కృతిక ప్రమాణాలను మేధాప్రమాణాలఅభివృద్ధిపరచడానికిసమన్వితంగాకృషిచేయకపోతే, ప్రపంచ మనజాలదు. ఈ కృషి చేయవలసిన బాధ్యత మన విద్యా సంస్థలది.

పాతకాలంలో అల్పసంఖ్యాక వర్గాలే నాయకత్వం వహించి, విధానాలను నిర్ణయించి, వాటిని అమలు జరుపుతూ ఉండేవి. ప్రజాస్వామ్యం వ్యాపించడంతో పరిస్థితి మారింది. ఇప్పుడు పౌరులంతా రాజ్య వ్యవహారాలలో ప్రమేయం వహించవలసి వుంటోంది. అంతేకాక ఆయా రాజ్యాల మధ్య ఇదివరకెన్నడూ లేని సంబంధాలు ఏర్పాటుఅవుతున్నాయి. అందువల్ల ఆధునిక ప్రపంచంలోని ప్రతి పౌరునికి, తగిన విద్యా వికాసం కలుగ చేయడం అవసరం అవుతోంది.

విద్యా వ్యాప్తి

ఆధునిక ప్రపంచంలో ఇరుగు పొరుగున ఉన్న ప్రజలు అధ్యాత్మికంగాను మానసికంగాను విడివడి ఉంటే, అది చాలా వినాశకారి అవుతుంది. ప్రజలు ఇలా వేరుపడి ఉండకుండా, మానసికంగాను హార్దికంగాను మానవజాతిలో ఐక్యతను నెలకొల్పి, మానవజాతి సాధించిన విజయాలను ఉమ్మడి శ్రేయస్సు కోసం వినియోగించడమే విద్యా సంస్థల ముఖ్య కర్తవ్యం.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాల మధ్య విద్యలో, ఐశ్వర్యంలో ఇంకా ఇతర విషయాలలో ఉన్న విపరీత వ్యత్యాసాలను తొలగించాలి; ఈ వ్యత్యాసాలు నీతిబాహ్యమైనవేకాక, సర్వ మానవ జాతికి వినాశకరమైనవి.

అభివృద్ధి చెందిన జాతులు తోటి మానవుల పట్ల తమ బాధ్యతలను క్రమంగా గుర్తించడం ముదావహం.

పెట్టుబడి

విద్య అంటే ప్రజలపై పెట్టిన పెట్టుబడి అన్నమాట. ఈ పెట్టుబడి వల్ల, మానవుల స్వభావం అభివృద్ధి అయి, ఉన్నత జీవన ప్రమాణాలు ఐశ్వర్య సౌభాగ్యాలు చేజిక్కుతాయి. విద్య మానవులలో పరస్పర పోరాటాన్ని నివారించి, నీతి నియమాల ప్రభావం సహకారం ద్వారా అభివృద్ధి సాధించడానికి దోహదం చేస్తుంది. వ్యక్తులలోని అంతః సంఘర్షణలే తరుచు జాతుల మధ్య సంఘర్షణలుగా రూపొందుతూ ఉంటాయి.

అందువల్ల సమగ్రమైన సమన్వితమైన వ్యక్తులను తయారుచేయడమే విద్యకు ఈ నాడు లక్ష్యంగా ఉండాలి.

బోధాచరణల ద్వారా హార్వర్డ్ మాన్ వంటి అమెరికన్ విద్యావేత్తలు చేసిన సేవ కేవలం అమెరికాకే కాక యావత్ ప్రపంచానికీ ఉపయోగపడింది."

భారతదేశంలో

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో ముఖ్యంగా సాంకేతిక విద్యలో సాధించిన అభివృద్ధిని డాక్టరు కబీర్ వివరించారు. అన్ని సెకండరీ తరగతులలో సైన్సును కళలను కొంత కొంత చేర్పడం, కాలేజీ స్థాయిలో సాంకేతిక విద్యార్థులకు కళలు, కళా విద్యార్థులకు శాస్త్రం కొంత వరకు బోధించడం ఈ మొదలైన చర్యల ద్వారా భారతదేశంలో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి కృషి జరుగుతోందనీ, వెనుకబడినతరగతులకుప్రాంతాలకు ప్రత్యేక సహాయం జరుగుతోందనీ, ఆయన చెప్పారు.

గురిజాలలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

(స్వ.వి.)

నల్లగొండ, డిసెంబర్ 1

నకిరేకల్ పంచాయితీ సమితిలోని గురిజాల గ్రామములో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరానికి నల్లగొండ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ జి. యస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. యీ శిక్షణ శిబిరంలో గురిజాల, గౌరవరం, వల్లాల గ్రామాల 50 గ్రామ సహాయకులకు మూడు దినములపాటు పంచాయతీ కమిటీలు, చిన్ననీటి వనరులు అభివృద్ధికర వ్యవసాయ విధానాలపై శిక్షణ యివ్వబడును.

ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ జి. యస్. రెడ్డి యీ విధంగా ప్రసంగించారు. యీ సహాయక శిక్షణ శిబిరం పంచాయతి కమిటీల ఆశయాలు ఆదర్శాలు ఏమిటో స్పష్టపరచగలదన్నారు. యీ శిబిరములో శిక్షణ పొందిన పిదప ఆయా గ్రామ సహాయకులు తమ గ్రామాభ్యున్నతికి తాము శక్తివంచన లేకుండా కృషి సల్పవలెనన్నారు, తదుపరి నకిరేకల్ పంచాయితి సమితి అధ్యక్షులు శ్రీ నంద్యాల శ్రీనివాస రెడ్డి, కె. మధుసూదనస్వామి, బి. డి. ఓ. ప్రసంగించారు. సాయంత్రము కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలాపాలు. అనంతరం నల్లగొండ జిల్లా పబ్లిసిటి యూనిట్ చేకొన్ని డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శనలు కూడా ప్రదర్శింప బడినవి.

పరడా గ్రామములో

నల్లగొండ తాలూకాలోని పరడా గ్రామంలో ఒక మంచినీటి బావికి శ్రీ జి.యస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సాయంత్రం ఒక్క బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. యీ సభలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డిగారు ప్రసంగిస్తూ యీ గ్రామములోని హరిజనులు, గృహవసతిలేక చాలా బాధపడుచున్నారని హరిజనులుకూడా మనతోటి వారని భావించి కనీసం వారికి గృహవసతి కల్పించుట స్థానిక పెద్దల విధియని పేర్కొన్నారు. తదుపరి నల్లగొండ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్. శంకర్రావు నల్లగొండ జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి వాడ గోపాలరెడ్డి, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. యాదగిరి రెడ్డి ప్రసంగించారు. తదుపరి పబ్లిసిటి యూనిట్ వారు కొన్ని ఫిలిం ప్రదర్శనలు జరిపారు.

ఆక్ట్రాయిగా వసూలు చేసిన రు. 40 వేలు

కెమికల్ అండ్ ఫార్మా స్యూటికల్ కంపెనికి చెల్లించి వేయుటకు నిర్ణయం

హైదరాబాద్, డిసెం 1

ఆక్ట్రాయిపన్ను రూపములో హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మా స్యూటికల్ వర్క్స్ నుండి మున్సిపల్ కార్పొరేషను వసూలు చేసిన డబ్బును తిరిగి చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పునిచ్చినది. ఆల్కహాల్ పై ఆక్ట్రాయిపన్ను వేయడం సరికాదని ఈసంస్థవారు పెట్టుకున్న పిటిషన్ పై హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా దీనినుండి వసూలు చేసిన రు. 40వేలు తిరిగి యిచ్చివేయుటకు కార్పొరేషన్ నిర్ణయించినది.

బి.ఎస్సీ. [అగ్రి] పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 1

గత సెప్టెంబరులో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ బి.ఎస్సీ (వ్యవసాయి) పరీక్షలో యీక్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు:

ప్రథమ పరీక్ష

8 9 10 11 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 మరియు 40.

ద్వితీయ పరీక్ష

కంప్లిట్ చేసినవారు: 46 47 48 49 50 53 54 55 56 57 58 59 61 63 64 65 66 67 68 69 70 71 72 73 74 మరియు 76.

తృతీయ పరీక్ష

77 78 79 80 81 82 83 మరియు 84.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

ప్రభుత్వ ఉద్యోగాల్లో తెలుగు రాని వారు

అయితేవారు నిర్ణీత గడువులోగా తెలుగు పరీక్షలో కృతార్థులవాలని ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెం 1

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు రాష్ట్రశాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుత రిక్రూట్‌మెంటు నియమాల ప్రకారం తెలుగు రాని వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చేర్చుకోరాదనేదిలేదన్నారు. అయితే నియమించబడిన వారు నిర్ణీత గడువులోగా తెలుగుపరీక్షలో కృతార్థులు కావాలి. వారు మూడేండ్లలో కృతార్థులు కాకపోతే వారిని తొలగిస్తారు.

తెలుగులో కనీసం మెట్రిక్‌స్థాయి అవసరమనే సూచనను ప్రస్తావించి పబ్లిక్ సర్వీసుకమిషన్ పరీక్షను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనను కమీషన్‌కు అందజేస్తుందని అన్నారు.

రాష్ట్రంలోని శాసనాల క్రోడీకరణ

ఆంధ్రప్రదేశ్‌లోని శాసనాలన్నింటిని క్రోడీకరించి ఒకసంచికను ప్రచురించే పని చురుకుగా సాగుతున్నదని న్యాయమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఒకప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

తిరుపతి పశువైద్య కళాశాల

తిరుపతి పశువైద్య కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సును ప్రవేశపెట్టి దాన్ని అప్‌గ్రేడ్ చేయాలని సంకల్పించబడుతున్నట్లు అటవీ మంత్రి శ్రీ మల్లిపూడి పల్నంరాజు శ్రీ పి. రాజగోపాల వాయుడు ప్రశ్నకుజవాబిస్తూ చెప్పారు. తృతీయ ప్రణాళికలో చేర్చబడిన ఈ విధానానికి రు. 25 లక్షల ఖర్చవుతుంది.

పరిషత్తులు,సమితుల అధ్యక్షులకు గౌరవభృతి

ప్లానింగుమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఒక ప్రశ్నకు జవాబిస్తూ జిల్లా పరిషత్తు అధ్యక్షులకు రు. 300 లు, పంచాయతీ సమితుల అధ్యక్షులకు రు. 100లు నెలకు గౌరవవేతనముగా యివ్వబడుతున్నదన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులయిన శాసన సభ్యులు ఉభయ వేతనాలనూ పొందరాదనే నియమం లేదన్నారు.

పరిషత్‌ల ఉపాధ్యక్షులు అధ్యక్షులుగా వ్యవహరించినప్పుడు వారు గౌరవభృతిని పొందే ప్రశ్న పరిశీలించబడుతున్నదని అన్నారు.

తృతీయ ప్రణాళిక

ప్లానింగుమంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళిక పరిమితి రు. 305 కోట్లుగా నిర్ణయించబడిందని అన్నారు. అందులో కేంద్ర వాటా రు. 200 కోట్లు. ప్రణాళిక వివరాలను రూపొందిస్తున్నారు. రేపు ముసాయిదా సభ ముందు ఉంచబడుతున్నది.

చెరకుపండే ప్రాంతం

వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో 1959-60లో 1882 ఎకరాలు, 1960-61 లో 1112 ఎకరాల భూమిలో చెరకు వేశారన్నారు.

ప్రణాళికా ప్రచారోత్సవం

ప్లానింగుమంత్రి శ్రీ పి. రంగారెడ్డి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకుజవాబిస్తూ 1960 ప్రణాళికా ప్రచార వారోత్సవ ప్రకటనలు యీక్రింది పత్రికలకివ్వబడినవన్నారు.

గోల్కొండ పత్రిక రు. 500, ఆంధ్రపత్రిక రు. 680, విశాలాంధ్ర రు. 600, ఆంధ్రజ్యోతి రు. 700, డైలీ న్యూస

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం డిసెంబర్ 3

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలే), 1-30 లలితసంగీత్: కె. సరళాదేవి. 1-50 తె-వా, 2-00 బడేగులామ్ అలీఖాన్ ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయవాడ నుండి కిలే), 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 యోగదర్శన్ కా ఆచార్య పతంజలి- ప్రసంగము (హిందీ) హర్షనాథ్ మిశ్రా, 7-30 విజయవాడ వలె, 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు. 8-00 ఆంగ్లంలో వార్తాసంగము. 8-15 వై. సత్యనారాయణ:సితార్, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 నేటి ప్రసంగము, 8-55 విరామ సంగీతము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రామవాఢపురం కృష్ణన్ (ఢిల్లీ నుండి కిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

80.86 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వయోలిన్:నిలయవిద్వాంసుడు, 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 విజయవాడ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎ. వెంకటేశ్వరరావు:వయోలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండికిలే), 1-00 "వనితావాణి", 1-30 శాస్త్రీయ సంగీతం. 1-50 తె.వా. 2-00 పిల్లలకు సంగీత శిక్షణ. 2-20 బొమ్మరిల్లు. 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హిందీసాహిత్య పరిచయము: భావ విలాస్ -ప్రసంగము- డి. రాజారావు 7-40 ఫిల్మునంగీతం, 8-00 ఎ. వెంకటేశ్వర రావు:వయోలిన్, 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-40 లలిత సంగీతం. 9-00 ఆం.వా, 9-15 నాగరికవాయిక వాటిక- రచన: రజని 9-30 రామవాఢపురం కృష్ణన్ (ఢిల్లీనుండికిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఎరువుల రవాణాకు శాసనం పరిశీలన

లోకసభలో శ్రీపాటిల్ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 1

ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఎరువుల అంతర రాష్ట్రీయ రవాణాపై విధించబడే పరిమితుల శాసనం ఇంకా పరిశీలనలో ఉన్నదని అన్నారు.

శ్రీ పాణిగ్రాహి వ్రశ్నకు జవాబిస్తున్న శ్రీ పాటిల్ ఆ శాసనం అంతర రాష్ట్రీయంగానేగాక జిల్లాల మధ్య ఎరువుల రవాణాకు కూడ సంబంధించినదై ఉండాలనే మద్రాసు ప్రభుత్వ ప్రతిపాదనదృష్ట్యా మొత్తం ప్రశ్న తిరుగతోడబడుతున్నది.

ఉభయ దేశాల ఆర్థిక మంత్రుల సమావేశం

తిరిగి త్వరలో జరిగే సూచన

న్యూఢిల్లీ, డిసెం 1

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభకు యిటీవల కాన్పాకిస్తాన్ ఆర్థిక మంత్రితో జరిపిన చర్చల గురించి నివేదిస్తూ ఆ చర్చల వలన ఉభయ దేశాల మధ్యగల ఆర్థిక విభేదాలు తగ్గినవని అన్నారు.

ఇటీవలి చర్చలు అంతిమ నిర్ణయానికి దారితీయనందుకు శ్రీ దేశాయ్ ఆశాభంగాన్ని వెలిబుచ్చారు.

అంగీకారానికి రావడానికై ఉభయ ఆర్థిక మంత్రులు తిరిగి సమావేశమౌతున్నారని ఆయనన్నారు.

రాజ్యసభలో కూడ అట్టి ప్రకటనే చేయబడింది.

లియోపాల్డువిల్లిలో లుముంబా ఇంటినుండి సొరంగం

లియోపాల్డువిల్లి, డిసెం 1

లియోపాల్డువిల్లిలో లుముంబా నిర్బంధంలో ఉంచబడిన ఇంటి నుండి కాంగో నది సమీపంవరకు ఒక సొరంగము కలదని కనుగొనబడినది. ఈ సొరంగానికి ఇనుప తలుపు కలదు లుముంబా అయితే ఈ సొరంగము నుండి పారిపోలేదని తలచబడుచున్నది.

అవినీతి జరిగే తీరులపై విచారణ

కేంద్ర పి.డబ్ల్యు.డి.ని గురించి కమిటీ నియామకం

న్యూఢిల్లీ, డిసెం 1

కేంద్ర పి.డబ్ల్యు.డి. లో అవినీతి లంచగొండితనం ఏ తీరులలో జరుగుతుందో విచారించి దాని నిరోధానికి సలహాలిచ్చే నిమిత్తం ఒక కమిటీని వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈకమిటీలో ఒక జాయింట్ సెక్రటరీ, ఒక చీఫ్ ఇంజనీర్, ఒకబి.టి.పి., చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్, డిప్యూటీసెక్రటరీలు ఉంటారు.

ఈవిషయాన్ని లోకసభలో గృహనిర్మాణం, సప్లయిశాఖల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి తెలిపారు.

కాశ్మీరు సత్వరాభివృద్ధికి అవకాశం

సాదిక్‌తో తన పొత్తువలన ఏర్పడినట్లు బక్షి వెల్లడి

శ్రీనగర్, డిసెం 1

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నిన్న మాగంలో రైతుల మహాసభలో ప్రసంగిస్తూ గులాం మహ్మద్ సాదిక్‌తో తన పొత్తువలన్య మరాష్ట్ర సత్వర పురోభివృద్ధి సాధమవుతుందన్నారు.

ఈ ఐక్యతవలన ప్రజల్ని దోపిడి చేసే స్వార్థపరుల ఆటకట్టబడుతుందని కాశ్మీర్ ప్రధాని అన్నారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:-

బహుమతి బాండుల తొలి లాటరీలో అమ్మనివి గూడ చేర్పు

శ్రీమతి తారకేశ్వరి సిన్హాచే కారణాల వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

అమ్మని బహుమతి బాండుల రెండర్లను కూడా బహుమతి బాండుల తొలి లాటరీలో చేర్చదమయిందని కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా లోక్‌సభలో శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ధ్రువపరిచారు.

బహుమతి బాండుల పూర్తి వరుసలకు సంబంధించిన బహుమతుల సంఖ్యనూ, మొత్తాన్నీ నిర్ణయించడమయింది కాబట్టి. అమ్మిన బాండులనూ, అమ్మని బాండులనూ కూడా లాటరీలో చేర్చవలసి వచ్చిందని ఆమె చెప్పారు.

శ్రీ బి. ఎస్. భార్గవా అడిగిన మరొకప్రశ్నకు సమాధానం చెబుతూ, రు. 7.87 లక్షల విలువైన 2588 బహుమతులను ప్రజలు గెలుచుకున్నారనీ, వాటిలో రూ. 4,95,100 విలువైన 1225 క్లెయిములు 1960 అక్టోబరు 31 వరకూ ఆమోదించబడి, చెల్లించబడ్డాయనీ ఉపమంత్రిచెప్పారు.

అమ్మని బహుమతి బాండుల ద్వారా ప్రభుత్వానికి సంక్రమించిన మొత్తం రూ. 12.87 లక్షలని కూడా ఆమె తెలియజేశారు.

బహుమతి బాండులనూ, జాతీయ సేవింగ్సు సర్టిఫికేట్లనూ హిందీలో ముద్రించేందుకు యేర్పాట్లు చేశారా? అని శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు లేదని కేంద్ర ఆర్థిక మంత్రి, శ్రీ మొరార్జీ దేశాయి లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు.

భారత రాజ్యాంగంలో 343(2) వ అధ్యాయంక్రింద ఇంగ్లీషే అధికార భాషగా వుంటోంది కాబట్టి, సేవింగ్సు సర్టిఫికేట్లనూ, తదితర ప్రభుత్వ సెక్యూరిటీలనూ ఇంగ్లీషులోనే ముద్రించాలని శ్రీ దేశాయి వివరించారు.

పంచదార పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం నివేదిక

పంచదార పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం నవంబరు 28 వ తేదీన ప్రభుత్వానికి నివేదికను సమర్పించిందని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ లోక్‌సభలో వెల్లడించారు.

వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు, దానిపై ప్రభుత్వం నిర్ణయాలు వీలైనంత త్వరలో ప్రకటించగలమని ఆయన అన్నారు.

పర్వశ్రీ ఎస్. ఎమ్. జెనర్జీ, రాజేశ్వరరావు, ఎన్. ఆర్. మునిస్వామి, అన్సార్, తంగమణి, అగ్వరీ, సుగంధి, కున్హన్‌లు అడిగిన ప్రశ్నకు జవాబుగా శ్రీ అబిద్ అలీ పై విధంగా చెప్పారు.

ఆకాశవాణి శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు

ఆకాశవాణి విదేశ ప్రసారాలు వినే కొంతమంది శ్రోతలు ముఖ్యంగా ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలకుద్దేశించిన గుజరాతీ, హిందీ శాస్త్రీయ కార్యక్రమాల శ్రోతలు శాస్త్రీయ సంగీతం కన్న లలిత సంగీతమే తమకు యిష్టమని అభిప్రాయాలు తెలియజేశారు. అయితే, ఐరోపా దేశాలకుద్దేశించిన కార్యక్రమాలలో శాస్త్రీయ సంగీత మంటే యిష్టంచూపే శ్రోతలు చాలా మంది వున్నారు. ఆఫ్ఘన్, తదితర దగ్గరి దేశాల శ్రోతలు కూడా శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను విని ఆనందిస్తున్నారు. అందువల్ల, విదేశాలలో నివసించే భారతీయులు ఆకాశవాణి శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను వినడం లేదని స్థూలముగా చెప్పడం సరికాదు. ఆకాశవాణి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేముందు శ్రోతల అభిరుచులను పరిశీలించడం జరుగుతోంది.

లోక్‌సభలో శ్రీ ఎమ్. బి. కాకూర్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ, కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి, డాక్టర్ బి. వి. కేస్కర్ పై విషయాలు తెలియ జేశారు.

ప్రత్యామ్నాయభాషగా హిందీ

అఖిల భారత సర్వీసులకూ, ఉన్నత కేంద్ర సర్వీసులకు ఉద్యోగులను తీసుకునే సందర్భంలో హిందీని కొంతకాలం తర్వాతప్రత్యామ్నాయ భాషగా ప్రవేశ పెట్టడానికి రాష్ట్రపతి ఉత్తర్వుమేరకు యూనియను పబ్లిక్ సర్వీసు కమిషనుతో సంప్రదించి అవసరమైన చర్యతీసుకోబడుతున్నది. యూనియను పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించే ఇతర పరీక్షలకు హిందీని ప్రత్యామ్నాయ భాషగా ప్రవేశపెట్టే విషయంలో ఇంతవరకూ ఎట్టి నిర్ణయం చేయలేదు. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ రాజ్యసభలో శ్రీ నవాబుసింగ్ చౌహాన్ ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో పై విధంగా తెలియ జేశారు. అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు కేంద్ర దేశీయాంగ మంత్రి సమాధానం చెబుతూ, మొదటి తరగతి ఉద్యోగుల నియామకాలు మొదలైన వాటికి సంబంధించిన ప్రకటనలలో ఆంగ్లానికి తోడు హిందీని కూడా క్రమంగా ప్రవేశపెట్టే విషయం ఇంకా పరిశీలనలో వున్నదని ఖరారు నిర్ణయం చేయడానికి మరికొంత వ్యవధి తీసుకుంటుందనీ చెప్పారు.

సర్దార్ పటేల్ జీవిత కథ

నవభారత నిర్మాతల పరంపరలో సర్దార్ పటేల్ జీవిత కథను ప్రకటించాలని తలపెట్టబడిందని రేడియో సమాచార, రేడియోశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ లోక్‌సభలో శ్రీ పి. ఆర్. పటేల్ శ్రీ ఎం. ఎం. గాంధీలు అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానంచెప్పారు. ఆయనలేఖలూ, ప్రసంగాలూ, రచనలూ, ప్రచురించే ప్రతిపాదన పరిశీలనలో లేదని కూడా ఆయన చెప్పారు.

భారత సమస్యలపై సర్దార్ పటేల్ అభిప్రాయాలు అన్న పుస్తకాన్ని 1949 లోనూ, "భారత్‌కీ ఏకతాకా నిర్మాణ్" అన్న పుస్తకాన్ని 1954 లోనూ ప్రచురణశాఖ ప్రచురించిందనీ, 1947-48 ల మధ్య సర్దార్ పటేల్ చేసిన ప్రసంగాలు ఆ సంపుటాలలో వున్నాయనీ కూడా డాక్టర్ కేస్కర్ చెప్పారు.

అభివృద్ధి ఋణ సహాయ నిధి

1960 ఆగస్టు 20 న లోకసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాచారం తర్వాత అమెరికా అభివృద్ధి ఋణ సహాయ నిధి యీ క్రింది ఋణాలను మంజూరు చేయడానికి అంగీకరించిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోకసభలో వెల్లడించారు:

పరిశ్రమల పేర్లు, ఋణ మొత్తం, వడ్డీరేటు, తీర్చేగడువు, ఋణం ఇవ్వబడిన కారణాలు వరుసగా ఈ దిగువ పేర్కొనబడినవి. పారిశ్రామిక పరపతి. పెట్టుబడుల కార్పొరేషనుకు 5 మిలియన్‌ల డాలర్లు 5 శాతం వడ్డీ 15 ఏళ్ళు తీర్చేకాలం ప్రయివేటు పరిశ్రమలకు మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలకయ్యే విదేశ మారక ద్రవ్య సమకూర్చుకుగాను ఇవ్వబడినది. ట్రాంబే ఫెర్టిలైజర్సుకు 80 మిలియన్‌ల డాలర్లు వడ్డీ 5 3/4 శాతం 10 ఏళ్ళు తీర్చేకాలం ట్రాంబేలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకయ్యే విదేశ ద్రవ్యం సమకూర్చుకుగాను ఇవ్వబడింది. ప్రయివేటు రంగంలో భారీ పరికరాలకు 25 మిలియను డాలర్లు భారతదేశంలోని ప్రైవేటు పారిశ్రామిక సంస్థలు భారీయంత్రాల సేకరణకుగాను పారిశ్రామిక సంస్థలకు ఉక్కు దిగుమతులకుగాను 25 మిలియన్‌ల డాలర్లు ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ఉక్కు సరుకుల దిగుమతికిగాను ఋణాలుగా ఇవ్వబడినవి.

ఈ ఋణ సహాయం ఒప్పందాల మీద ఇంకా సంతకాలు జరగలేదని శ్రీ దేశాయ్ తెలియజేశారు.

శాస్త్రజ్ఞుల ఉద్యోగ వ్యవహారాల సంఘం

శాస్త్రజ్ఞుల ఉద్యోగ వ్యవహారాల సంఘం వారికి సంబంధించిన సమస్యలను, శాస్త్రజ్ఞుల శాఖను నెలకొల్పే విషయం పరిశీలించి, చిన్న వయస్సు గలవారిని పోటీ పరీక్ష ద్వారా తీసుకుని, ఖాళీలు వచ్చిన సందర్భాలలో ప్రమోటు చేసేపద్ధతి శాస్త్రజ్ఞుల విషయంలో సముచితం కాదని ఆ సంఘం తాత్కాలిక నిర్ణయంచేసినదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎం. ఎం. దాస్ లోకసభలో శ్రీయుతులు రామకృష్ణాగుప్తా, రాజేంద్ర సింగ్, శ్రీమతి రేణుకా రే అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

శాస్త్రజ్ఞుల బృందాన్ని నెలకొల్పే ప్రత్యామ్నాయ పద్ధతిని పరిశీలించవలసిందిగా ఆ సంఘం సభ్యులలో ఒకరిని కోరడం జరిగినదనీ, ఇతర విషయాలను ఆ సంఘం సభ్యులు పరిశీలిస్తున్నారనీ, తాత్కాలిక నిర్ణయాలను అభిప్రాయంకోసం శాస్త్రవేత్తలకు తెలియ జేశారనీ, సమాధానాలు వచ్చిన తర్వాత సమస్యను సమగ్రంగా తిరిగి పరిశీలిస్తున్నారని కూడా ఆయన తెలియ జేశారు.

మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వివాదం

బెంగుళూర్, డిసెంబర్ 1

మైసూర్ ముఖ్యమంత్రి బి.డి.జట్టి, పి.సి.సి. అధ్యక్షులు ఎస్. నిజలింగప్ప కొద్దిరోజుల్లో ఢిల్లీకి కాంగ్రెస్ హైకమాండుతో సంప్రదింపుల నిమిత్తం వెళ్ళనున్నారు. డిసెంబర్ 4 వ తేదీన జట్టి ఢిల్లీలో ఉంటారు.

ఇక్కడికి వచ్చిన కేంద్ర మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మైసూర్ కాంగ్రెస్‌లోని ఉభయ పక్షాల నాయకులతో చర్చించారు.

లక్నో విశ్వవిద్యాలయం

లక్నో, డిసెం 1

లక్నో విశ్వవిద్యాలయం డిసెంబర్ 8 వరకు మూసివేయబడినది.

యూనివర్సిటీ ఆవరణలో నవంబర్ 28 వ తేదీన విద్యార్థులు జరిపిన ప్రదర్శనల సందర్భంగా 29,30 తేదీలు విశ్వవిద్యాలయం మూసివేయబడి ఉండెను.

వాణిజ్య వాసవాలు

మెసర్స్ కల్వకుర్తి వాణిజ్య మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 30

(క్వింటల్ ధరలు)

నానబరాలు	50-30 53-50
గర్కులు	48-70 45-50
పాలకుర్కులు	49-00 51-30
24 నంబర్లు	84-30 86-50
బంగారుతీగెలు	60-70 65-20
గుజ్జులు	52-50 54-00
గొట్టెలియ్యం	40-10 42-80
కునుమలియ్యం	
కొడ్డ బియ్యం	49-20 51-10
వెంబరు గో.	51-80 54-50
సాంబర్లు	
కొత్తపాంబర్లు	56-00 58-00
మాకలు	32-10 48-00
వరంగల్ సాం.	66-50 73-00
బన్సీగోధుమలు	59-00 64-00
కుస్మలు	35-00 37-00
కందులుపెద్దవి	38-00 42-00
కందులు చిన్నవి	32-00 37-00
మినుములు	43-00 48-00
పెసగలు	41-00 45-00
బెల్లం కొ.	35-00 43-00
పెసళ్ళు కొ.	40-00 44-00
తెల్లజొన్నలు	43-50 45-00
పచ్చజొన్నలు	81-50 88-00
మిరపకాయలు	110-00 170-00
పసుపు	104-0 108-00
ఉల్లిగడ్డ కొ.	18-00 26-00
చింతపండు కొ.	40-00 85-00
నల్లవులవలు	38-00 40-00
తెల్లనువ్వులు	105-00 116-00
సద్దలు	40-00 43-00
పెద్ద కందిపప్పు	62-52 64-80
చిన్న కందిపప్పు	51-80 53-52
పెసగపప్పు	54-48 55-87
పెసరపప్పు	58-00 59-84
మినుపపప్పు	61-62 63-41
ఆముదాలు	66-00 67-00
లంకపిండి	41-00 42-87
ఇలాతిదాన చి.	56-00 70-00
యెర్రనువ్వులు	105-00 107-00
యెర్ర బొబ్బర్లు	49-00 51-00
అల్లం	45-00 50-00
ధనియాలు కొ.	60-00 75-000
శర్కరి గోధుమలు	69-00 70-00
లంకపప్పులు	52-00 54-00
యెర్రగోధుమలు	52-00 55-00
పత్తిగింజలు	58-72 63-72

ఈప్రకారము యీరోజు అణాన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

వరంగల్ జిల్లా జనసంఘ సభలు

వరంగల్, డిసెం 1

వరంగల్ జిల్లా జనసంఘ సభలు గత నెల 27, 28 తేదీలలో జరిగినవి. ఇందు వరంగల్ జిల్లాను ప్రభుత్వం తిరుగబ్బుగ మార్చాలని జనసామాన్యాలు తీర్మానించాలని అమ్మకం వన్నుకే స్థాయిలో పేయబడ్డాలని తీర్మానాలు చేయబడినవి. ఈ సభలకు జిల్లాలనుండి 800 మంది హాజరయినారు. డాక్టర్ రామ్ శర్మ వీనికి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ కార్యాలయము మెదక్ జిల్లా, సంగారెడ్డి.

టెండర్ నోటీసు

జిల్లా పరిషత్తు అధీనములో నుండబడినటువంటి సెకండరీ విద్యాలయములకు సైన్సు లేదా లేబరీ పరికరములు అవసరమై యున్నవి. కావున యీ నోటీసు ప్రచురించిన 10 దినములలో నీలువేయబడిన టెండర్లను దిగువ సంతకము చేయబడినటువంటి ఆఫీసరుకు పంపవలయును. పరికరములకు టోకెన్ యించబడిన ధనము రు. 25,000/-

1. టెండరు ది 10-12-60 న జిల్లా పరిషత్ కార్యాలయమున కార్యదర్శి గారిచే ఉదయం గం 11-0 లకు తెరువ బడును.
2. ప్రతి టెండరు వెంబడి రు. 625/-లు ధరావతు పంపవలయును.
3. నమూనాలు మరియు ధరలను పరిశీలించిన పిదప దానికి సంబంధించిన కమిటీ నిర్ణయించును.
4. సాధారణముగా తక్కువ ధరలుగల టెండర్లను ఆమోదించబడును.
5. అవసరమున్న పరికరములు వట్టి కార్యాలయమునుండి పొందగలరు.

కార్యదర్శి
జిల్లా పరిషత్, మెదక్.

జిల్లాపరిషత్తు కార్యాలయము,
మెదక్ జిల్లా, సంగారెడ్డి.

టెండరు నోటీసు

జిల్లాపరిషత్ పరిధిలో నుండబడినటువంటి సెకండరీ విద్యాలయములకు సర్దీనందు అవసరమున్నది. కావున యీ నోటీసు ప్రచురించిన 10 దినములలో నీలువేయబడిన టెండర్లు దిగువ సంతకము చేయబడినటువంటి ఆఫీసరుకు పంపవలెను. పర్నీచరు కొరకు టోకెన్ యించబడిన ధనము రూ. 87,000/-

1. సాధారణముగా తక్కువ ధరలుగల టెండర్లను ఆమోదించబడును.
2. నీలువేయబడినటువంటి టెండర్లు ది 10-12-60 ఉదయం గం: 11-00 లకు జిల్లాపరిషత్తు కార్యాలయములో కార్యదర్శిగారిచే విప్పబడును.
3. అవసరమున్నటువంటి పర్నీచరు తదితర పరికరముల యొక్క పట్టిక జిల్లాపరిషత్తు కార్యాలయము నుండి పొందగలరు.
4. ప్రతి టెండరు వెంబడి రూ. 925/- ధరావతు పంపవలెను.

కార్యదర్శి,
జిల్లా పరిషత్తు మెదక్.

జిల్లాపరిషత్ కార్యాలయము,
మెదక్ జిల్లా, సంగారెడ్డి.

టెండరు నోటీసు

జిల్లాపరిషత్ కొఱకు 5 నుండి 10 వఱకు హార్సుపవర్ గల ఆయిల్ యింజన్లు సప్లయిచేయుటకు ది 10-12-60 రోజున నీలువేయబడిన టెండర్లను ప్రభుత్వముచే గుర్తింపబడిన మరియు ప్రసిద్ధిచెందిన సంస్థలనుండి పంపించ కోరబడినవి.

1. టెండర్లను ది 10-12-60 ఉదయం గం. 11-00 లకు జిల్లాపరిషత్తు కార్యదర్శిగారిచే పరిషత్ కార్యాలయమునందు పరిశీలార్థం తెరువబడును.
2. ప్రతి టెండరుతో రూ. 175/- లు ధరావతు పంపవలయును.

కార్యదర్శి,
జిల్లాపరిషత్, మెదక్.

నియాన్
ఎలక్ట్రిక్
చిహ్నాలు
వివిధ రంగులలో
ఆధునిక డిజైనులలో
మీ వ్యాపార సంస్థలకు
అనువైన పద్ధతిలో
సబా అండ్ కో
చపల్‌రోడ్, హైదరాబాద్
ఫోన్ నెం: 34016
PRESS ADVERTISING & HOARDINGS etc.

4 వ సంయుక్త వారము!
మీ కుటుంబములోని ప్రతివారికి తప్పక చూపించ వలసిన ఉత్తమ చిత్రము!
నల్లపరెడ్డి బ్రదర్స్
కన్నకూతురు

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, జేవిఉమ.
కమల్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్.
3 ఆటలు: 2-30, 6-00, 9-30.
(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము
కన్‌వర్ కళామందిర్స్:
దిల్ భితేర హంభితేరే
తా: ఉషాకిరణ్, బాల్‌రాజ్ సహాని, కుమ్‌కుమ్, మోహన్‌ఫోలు.
సంగీతం: కళ్యాణ్‌జి ఆనంద్‌జి.
లిబర్టీ హైద్రాబాద్. ప్రకాష్ మంగళ్‌హాట్-హైద్రాబాద్.
3 ఆటలు: 3-30, 6-30, మరియు 9-30.
(Trupix) జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్.

9-12-1960 శుక్రవారము రోజు మ్యాటినీతో ప్రారంభం.

తారాగణం
కాంతారావు,
కృష్ణకుమారి,
రాజనాల,
ఆదోనిలక్ష్మి,
మీనాకుమారి
ముక్కామల.
కమల్ హైద్రాబాద్.
రాహత్ ముషీరాబాద్.
చిత్రా సికింద్రాబాద్.
మరియు
లక్ష్మి వరంగల్.
విశ్వశ్ ప్రొడక్షన్స్ వారి
జీనజీయర్గ్
పూజా మహిమ
సంగీతం
రాజన్-నాగేంద్ర.
ఆటలు: 3-30, 6-0, 9-30.
—పూర్ణా విడుదల—

నేడు 12-00 గం॥ బ్రహ్మాండమైన విడుదల

పల్లెటూరి యువతీ యువకుల ప్రణయగాథను చిత్రించిన అద్భుత వినోద చిత్రము.

"నూర్ రిషాదీ" "తరానా" చిత్ర చిత్రాతలు సమర్పించుచున్న

మురళీ మూవీటోన్స్

చాంద్ మేరే ఆజా

—: తారాగణం :—

భారత్‌భూషణ్, నందా, నళినీఖోంకర్, జీవన్, మారుతి.

దర్శకుడు

రామ్ దర్యాని.

సంగీతం

చిత్రగుప్త.

ప్రభాత్- హైద్రాబాదు

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-30, 6-30, 9-30.

చిత్రా- సికింద్రాబాదు

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30



MURLI MOVIETON'S

Chand Mere Aja

PRODUCED & DIRECTED BY RAM DARYANI • MUSIC CHITRAGUPTA

మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి.

(Nima) —జనతా చిత్రా విడుదల.

18 వ సంయుక్త వారం

పి. వి. వి. యస్. యమ్. వారి

భట్టి విక్రమార్క

రీగల్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు హైహింద్- సూర్యాపేట్ ప్రైమ్- నల్గొండ.

— అమర్ పిక్చర్స్ విడుదల.

(Nima)

20వ సంయుక్తవారము

అశ్వరాజ్ వారి

దీపావళి

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు.

రామేశ్వరి టాకీస్

మిర్జాలగూడ.

ఆటలు: 2-30, 6-00, 9-30.

4 వ వారము

భారత్- మహబూబ్‌నగర్.

3 వ వారము

కృష్ణా టాకీస్ - సూర్యాపేట

2 వ వారము

ప్రభాత్- నిజామాబాద్

తీరందాజ్- సిర్పూర్

శశిమహల్- రాయచూర్

(Nima) —పూర్ణా విడుదల.

జపాన్ యువరాజుచే భారత గ్రామ సందర్శన

నిప్పాలి, డిసెంబర్ 1

జపాన్ యువరాజు అఖిహిటో యువరాణి మిచికో గ్రామీణభారతానితో సంబంధాన్ని పెట్టుకోడానికై ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్ జిల్లా నిప్పాలి గ్రామాన్ని సందర్శించారు.

ఆ గ్రామంలో వారు రెండుగంటలు సేపు గడిపారు. సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని పెంపొందించడానికి జరిగే కృషిని గమనించారు.

"మేము చూసిన దాన్ని బట్టి మీ గ్రామాలకు ఉజ్వల భవిష్యత్తుఉన్నట్లు తెలుస్తున్నది" అని యువరాజు అఖిహిటో అన్నారు.

పర్యటనానంతరం రాజదంపతులకు గ్రామ సభ స్వాగత పత్రాన్ని సమర్పించినది.

ఆ గ్రామ పెద్ద సన్మాన పత్రాన్ని చదువుతూ చెస్నిన్‌లో వారికిగల అభిరుచిని ప్రస్తావించి స్థానికంగా తయారు చేయబడిన చెస్నిన్ రాకెట్లను బహూకరించారు.

యువరాజు జపాన్ యీ గ్రామాన్ని చూసే అవకాశం లభించినందుకు సంతోషం వెలిబుచ్చారు.

సమాజాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. దేవారి వెంట ఉన్నారు.

పామీర్ పర్వతాలలో కాంస్యయుగం

మాస్కో, డిసెంబర్ 1

పామీర్ ప్రాంతపు ప్రాచీన చరిత్రను పరిశోధిస్తున్న పి.రనోవ్, యీ ప్రాంతంలో కాంస్యయుగపు ప్రజలు నివసించిన స్థలాన్ని కనుగొన్నాడు. ఇక్కడ త్రవ్వకాలు జరుపగా క్రీ.పూ. ప్రథమ ద్వితీయ సహస్రాబ్దాలనాటి పురావస్తు అవశేషాలు కనుగొనబడ్డాయి. ఇప్పుడు అంతరించి పోయిన కొన్ని జాతుల జంతు అవశేషాలు, కంచుతో చేసిన బాణపు కొనలు, పాత్రలు యిక్కడ లభించాయి.

కాంస్యయుగంనాటి యీస్థలంకనుగొనబడడంతో పామీర్స్‌లో ప్రాచీన జీవితంగురించి యింతవరకు తెలియని విషయమొకటి స్పష్టమైంది. శీతోష్ణస్థితి తీవ్రంగా వుండడంవల్ల పామీర్స్ ప్రాంతంలో ప్రాచీనకాలంలో మనుషులు నివసించలేదని ప్రపంచంలోని కొందరు చరిత్రకారులు చెప్పిన అభిప్రాయాన్ని 1957 లోనే పి.రనోవ్, క్రీ.పూ. 8 వ-5వ సహస్రాబ్దాల నాటి శిలాయుగపు స్థలాలను కనుగొని, ఖండించారు. కాంస్య యుగంలో కూడా అక్కడ మానవులు నివసించేవారని యిప్పుడు రుజువైంది.

ప్రాచీన కాలంలోపామీర్స్‌వాతావరణం అంత తీవ్రంగావుండేదికాదనీ, అడవులు, పచ్చిక బయళ్ళూ వుండడం వల్ల వేటగాళ్ళు, పశువుల కాపరులకు నివాసయోగ్యమైన ప్రాంతంగా వుండేదని యిక్కడ కనుగొనబడినఅవశేషాలవల్ల నిరూపిత మవుతూంది. గడచిన కొన్ని సహస్రాబ్దాలలో పామీర్ పర్వతాలలో మార్పులు సంభవించి, వాతావరణం తీవ్రమై, అక్కడి ప్రజలు మధ్య ఆసియాకూ, ఉత్తర భారతదేశానికీ వలసవెళ్లవలసి వచ్చిందని, యిప్పుడు స్పష్టంగా నిర్ధారణమైంది.

జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశం

జనవరి 13 కు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

డిసెంబర్ 10, 11 తేదీలలో జరగవలసిఉన్న జాతీయాభివృద్ధి కౌన్సిల్ 1961జనవరి 13,14తేదీలకు వాయిదా పడింది.

తృతీయ ప్రణాళికవధశాలు, ఇతర వివరాలపై కేంద్ర మంత్రులతో మాట్లాడడానికి ఎక్కువ సమయం కావాలని ప్లానింగ్ కమీషన్ కోరినందున యీ వాయిదా అవసరమైనదని తెలుస్తున్నది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, డిసెంబరు 1

ప్రారంభం	32	12
ముగింపు	32	15

అమ్మకం ప్రకటన

సెంట్రల్ చాందా డివిజన్, సౌత్ చాందా డివిజన్, రాజూరా సబ్‌డివిజన్, ఈస్టు చాందా డివిజన్ మరియు వెస్టు చాందాలలోగల అడవులలోని తెండు ఆకు మరియు ఇతర కలపసామగ్రిని దిగువ సుచాహరించిన ప్రకారము 1961 జనవరి 4వ తేదీనుండి ప్రతి రోజు సాయంత్రము 4-0 గం॥ వెస్టు చాందా డివిజనల్ ఆఫీసులో వేలము వేయబడును.

(1) సెంట్రల్ చాందా ఫారెస్టు డివిజన్.

(2) సౌత్ చాందా ఫారెస్టు డివిజన్.

(3) రాజూరా ఫారెస్టు సబ్ డివిజన్.

(4) ఈస్టు చాందా ఫారెస్టు డివిజన్.

(5) వెస్టు చాందా ఫారెస్టు డివిజన్.

పైన పేర్కొనబడిన డివిజన్ క్రమము ప్రకారము అమ్మకము జరుగును. ఒక డివిజన్ అమ్మకము పూర్తయిన వెంటనే రెండవ డివిజన్ అమ్మకము ప్రారంభమగును. కౌలుగడువు మామూలుగా 3 సంవత్సరములు వుండును.

అమ్మకపు నిబంధనలు, జహిర్ నామాల పొందదలచినవారు. సంబంధించిన డివిజనల్ ఆఫీసర్లతో సంప్రదించ వచ్చును.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ సెంట్రల్ చాందా డివిజన్:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ సౌత్ చాందా డివిజన్:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ ఈస్టు చాందా డివిజన్:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ వెస్టు చాందా డివిజన్:

సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ రాజూరా సబ్ డివిజన్.

చాందా

తేది. 11-11-1960

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెల్యచేయునదేమనగా కమ్మగూడ, మౌజే తురకయాంజాల, తా॥ షర్కి కాపురస్తులగు శ్రీ కాకుమాని రాయన్నగారు తన చనిపోయిన తమ్మునికొడుకులు చిన్నయ్యమరియు అందోని గారలు మైనరగుటచే సమష్టి ఆస్తి కమ్మగూడ లోని 20ఎకరాల రేగడిని అమ్మి వారిని అన్యాయముచేయ తలచినట్లు తెలుస్తున్నది. సదరు ఆస్తిని యెవరైన కొన్నను లేక రహన్, పెట్టుకొన్నను మైనరులగు సదరు పిల్లలకగు నష్టమునకు బాధ్యులగుదురని హెచ్చరిస్తున్నాము.

ఇట్లు

సయ్యద్ అహ్మద్ వకీలు

రామచంద్రరావు వకీలు

మహారాజాబహద్దుర్ దేవిడి, పాఅలిబండ, హైద్రాబాద్.

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4830

హైద్రాబాద్, 8-12-60

అశోక్ చిప్స్	184-75
బంగారం	185-00
సవరన్	90.00
వెండి తు॥ 100 కి	226-00
చిల్లర తు॥ 1 కి	2-28

ప్రకటన

జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయము, నల్లగొండ

మెటర్నటీ అసిస్టెంట్ల శిక్షణ కొరకు జిల్లావైద్యశాఖాధికారిచే స్త్రీల వద్దనుండి దరఖాస్తులు కోరబడు చున్నవి.

1. వయోపరిమితి:- 1-12-60 నాటికి 18 సం॥ లోపుగాని 35 సం॥ అతి మించిగాని యుండరాదు.
2. విద్యార్హతలు:- 1. 6వ తరగతి ఉత్తీర్ణులై యుండవలయును.
   2. ఉన్నత విద్యార్హతలు గలవారికి ప్రాముఖ్యమివ్వబడును.
3. అవివాహితులు మరియు విధవ స్త్రీలకు ప్రాముఖ్యమివ్వబడును.
4. గర్భిణీ స్త్రీలు, చంటి బిడ్డల తల్లులకు ప్రవేశ అర్హతలేదు.
5. శిక్షణ కాలము.....18 మాసములు.
6. స్టయిఫండ్ 1. నెలకు కరువు భత్యం వగైరా కలుపుకొని రు. 25-75 న. పైసలు.
   2. పూర్తి శిక్షణ కాలమునకు 4 జతలకు పుస్తకములు, దుస్తులకుగాను రు. 75 ఇవ్వబడును.
7. దరఖాస్తు ఫారములకు, తదితర వివరములకు స్వంత చిరునామాకు మరియు తగినన్నితపాల బిళ్ళలు అతికించిన కవరు జతపరచి తెప్పించుకొనవచ్చును.
8. అభ్యర్థినులు తమ స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు పిలిచినప్పుడు అసలు సర్టిఫికెట్లతో హాజరు కావలయును.
9. అభ్యర్థినులు తమ దరఖాస్తులను జిల్లా వైద్యశాఖాధికారి, నల్లగొండ వారి కార్యాలయమునకు 7-12-1960 తేదీలోగా చేరునట్లు పంపవలయును. ఆ పైవచ్చు దరఖాస్తులు పరిశీలింపబడవు.

గమనిక: నల్లగొండజిల్లాకు చెందిన అభ్యర్థినులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

నల్లగొండ
తే. 21-11-1960

సం. డి. తులసీదాస్
జిల్లా వైద్యశాఖాధికారి

నేడే గొప్ప విడుదల

ప్రతి బాలుడు తన జీవితములో విద్య, వాత్సల్యము సరైన దుస్తుల కోరుట వారి జన్మహక్కని రుజువుపరచు ఇంపైన చిత్రం.

—జవహర్ లాల్ నెహ్రూ.

బనిరూప ఫిల్మ్స్ సమర్పించు:

మాసూమ్

దర్శకత్వం:- సత్యన్ బోస్.

తా: అశోక్‌కుమార్, నరోత్తమ్‌యిరాని, అజిత్, పానీయిరాని, అనువగువ్వ, మన్ మోహన్ కృష్ణ.

దిల్‌షాద్ హైదరాబాద్ శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

మినర్వా సికింద్రాబాద్ శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Nima) —డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహత అండ్ కంపెనీ.

Edited Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Publication Limited At the Golkonda Printing Press Hyderabad

నేడే సా॥ 2-30 గం॥ మహత్తరమైన విడుదల

ప్రేక్షకులు ఎదురు చూచుచున్న మహత్తర చిత్రమును వెండితెరపై చూచి ఆనందించండి. నర్సు-రోగి మధ్య ప్రణయగాథ!



ఆంధ్ర: వీరమేశ్వరి రిలీజ్ - నైజాం: విజయ రిలీజ్

తా: సావిత్రి, బాలయ్య, కాంతారావు, రమణారెడ్డి మరియు ప్రభాకర్ రెడ్డి.

సాగర్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్ రామా వరంగల్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥ (హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్)

(Trupix) —విజయ విడుదల.

9-12-1960 శుక్రవారం విడుదల

మహత్తర సంగీతమయ చిత్రము!

రిపబ్లిక్ ఫిల్మ్స్ కార్పొరేషన్ సమర్పించు

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, కుమ్ కుమ్.

దర్శకత్వం ఎస్. యు. సన్నీ | సంగీతం నౌషాద్ | ఛాయాగ్రహణం ఫరీదున్ ఇరాని

అశోక్ హైద్రాబాదు

శుక్ర, శని, ఆది 8 ఆటలు: 8-30, 6-30, 9-30

నేటి నుండి ఉ॥ 10-0 నుండి మ॥ 12-0 మధ్యన. రు. 3/- 2-50, 2/- లకు మాత్రమే అడ్వాన్సు బుకింగ్.

జమ్ ఖుద్ హైద్రాబాదు

శుక్ర, శని, ఆది 5 ఆటలు: ఉ॥ 9-0, మ॥ 12-15, 3-30, 6-30, 9-30

అజంతా సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30 గం॥

నేటినుండి ఆటల పద్ధతులలో అడ్వాన్సు బుకింగ్.

అశోక్ మరియు అజంతాలలో నూతన రేట్లు ప్రవేశ పెట్టబడినవి. రేట్లు: 0-50, 1-00, 1-50, 2-00, 2-50, 3-00